యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu

www.christavanaadu.weebly.com

**CHRISTAVANAADU**
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P, INDIA. Call : 9346960601, 9490866640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 4
ఎడిటర్ : వై.కనకరాజు
2015 అక్టోబర్ 1-15
పేజీలు : 8

PUBLISHED FROM
VISAKHAPATNAM

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

మర్మగర్భ వివరణలు.. అనేక ప్రశ్నలకు.. సందేహాలకు సమాధానాలు ఒకే చోట

'క్రైస్తవనాడు'

## సంచలనం!

ఆర్టికల్స్‌లో..!

చదవండి! అనేకులతో పంచుకోండి!! పేపరుమరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం.
- ఎడిటర్




ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ★

సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియైయున్నాడనియు, తానెవనికి దానినను గ్రహింప నిశ్చయించునో వానికి అనుగ్రహించుననియు నీవు తెలిసికొనువరకు... ★

ప్రపచంవ్యాప్తంగా ఆయా సమయాలను బట్టి పరిపాలకులను ఎన్నుకొనుటకు ఎన్నికలు నిర్వహించు ప్రక్రియ మనకు తెలిసిందే! ఎన్నికలప్పుడు ప్రజల నెత్తిన ఎన్నెన్ని వాగ్దానాలు కుమ్మరించబడాయో మనకు తెలియంది కాదు. అసాధ్యమై నవి కూడా అనుకోని పరిస్థితులలో చేస్తామని చెప్తూ వరాలు ఇచ్చే స్తుంటారు. ఏదైతే నేం ఎలాగోలా ఎన్నికలు ముగిసి ఒకరు గెలుపొందుతారు. అలా గెలిచిన వారిలో కొందరు తమ తరము వారికి మంచి చేసిన వారున్నారు. మరి కొందరు తమ సొంతవారిని బాగుచేసుకొనేవారుండవచ్చు. ఇంకొందరు ఎవరికి ఏమీ చేయక తమ కుటుంబాన్నే చూసుకుంటారనే పేరు పొందిన వారిగా, అలా ప్రసిద్ధి చెందినవారిగా కనబడతారు.

2



పరమాత్మను ఒకటి అడిగితే ఒకటే వస్తుంది. అడక్కపోతే అన్నీ వస్తాయి
- డా. టి.కె.వి. రాఘవన్
ప్రముఖ హైందవ పండితులు



దేవునితో ఎక్కువ సమయం గడిపితే పాపం చేయుటకు సమయమే ఉండదు.
- బ్రదర్ కె. రత్నకుమార్
గుంటూరు.




శత్రువుని కొట్టాలంటే చెయ్యే ఎత్తనక్కర్లేదు. వాడికి అందనంత ఎత్తు ఎదిగితే చాలు.
- మంచుమనోజ్
ఝుమ్మందినాదం చిత్రంలో

ఆంధ్రప్రదేశ్ NORTH EAST WEST SOUTH తెలంగాణ


పండగ వాతావరణం మధ్య

## 'అమరావతి'కి ముహూర్తం!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా పండగ వాతావరణం కనబడాలి. సకల మత ప్రార్థనలు జరగాలి. అన్ని గ్రామాల నుంచి మట్టి తీసుకురావాలి.. ఇలా అనేక ఆశలమధ్య ఆంధ్ర రాష్ట్ర రాజధాని శంఖుస్థాపనకు ముహూర్తం నిర్ణయించారు సి యం చంద్రబాబు. ప్రధాని మోడీ, చైనా, జపాన్ 'ప్రముఖుల'తోబాటు మరెందరో ఆ కార్యక్రమంలో పాల్గొంటారని చెబుతున్నారు. ముహూర్తం జరిగిన తర్వాత రాజధాని నిర్మాణంపైనే గురి పెడతారా లేక మిగతా జిల్లాల నగరాల సమాభివృద్ధికై పాటుపడతారా అన్నది అనేకుల సందేహం! ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!!

వివాదంలో రెవ.డా.పి.యేసుపాదం తదితరుల భూములు! 5 లో





రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్

33 వ, యేట ప్రవేశించిన క్రైస్ట్ సాల్వేషన్ చర్చి పరిచర్యలు! 5 లో

కోపము 7 లో



- డా.జాయ్ చెరియన్



బిషప్ ఎం.ఎ.పాల్

దేహ విమోచనము 4 లో

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5 గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

## విశ్వాసులూ.. జర జాగ్రత్త!

సేవంటే ఎంటో తెలియకుండానే.. దేవుని సేవ చేస్తున్నామంటున్నారనేకులు. ఎవరి బుర్రలోకొచ్చింది వారు చేస్తుంటారు. దాన్నే దేవుని సేవంటూ భ్రమపడుతున్నారు. ఎన్నాళ్లిలా చేస్తున్నారంటే సంవత్సరాలనుంచీ అంటుంటారు. మరెందుకు మేము చేస్తున్నది అభివృద్ధి నొందట్లేదు? ఎందుకు విస్తరించట్లేదు? అన్నది ఏకోశానా ఆలోచించుకోరు అట్టివారు. అందుక్కారణం.. వారికి దేవుని సేవ ఎలా చేయాలో అన్నది తెలియకపోవడమే. తెలియాలంటే బైబిల్లో వ్రాయబడినవి చదవాలి.. గ్రహించాలి.. ఆచరణలో చూపాలి.. కనీసం చూపేందుకైనా ప్రయత్నించాలి. ఏదీ చెయ్యరు. చేస్తే 'డబ్బు' అయిపోతుందన్న భయం.

దేవుని వాక్యం ఎరిగేందుకు శ్రమించని వారు.. అందుకోసం డబ్బు ఖర్చుపెట్టని వారు ఎనాటికీ సేవకులు కాలేరు. తెలియని వారిచే దేవుడెట్లు చేయించుకుంటారు? కనీసం నేర్చుకునేందుకైనా ప్రయత్నించని బద్ధకస్తులు, పిసినార్లు దేవునికి అవసరం లేదంటుంది బైబిలు. తమకు తేరగా ఏదైనా వస్తే సేవ చేస్తాం అన్న తెగకు చెందినవారూ ఎక్కువగానే కనబడుతున్నారు. వారు దేవుని వాక్యాన్ని ఏనాడు ఎరుగని వారు. నేర్చుకొన ప్రయత్నించని వారు. మరి కొందరైతే సేవ చేస్తూ దిన దినాభివృద్ధి చెందుతు తమ కుటుంబ సాక్ష్యాన్ని లోకాన పెంచుకుంటున్న వారిపై నిందలేయడానికీ వెనుకాడరు. తద్వారా మరిన్ని శాపాలను మూటగట్టుకొంటుంటారు. ఇలా సేవలో అనేకమంది మనకు తారసిల్లుతుంటారు. అందువల్ల ఎవరు మంచి సాక్ష్యం కలిగి సేవచేస్తున్నారు? మరెవరు వాక్యం ఎరుగకుండా, సాక్ష్యం లేకుండా జీవిస్తూ, సేవ చేస్తున్న వారిపై అపనిందలేస్తూ, దిన దినానికి శాపాస్పదులై నాశనానికి పరుగెడుతున్నారన్నది అందరూ గమనించుకోవాల్సిందే! లేకుంటే.. మోసగాళ్ల బారినపడి తమ ఆస్తులు, పరువు మర్యాదలు పోగొట్టుకోగలరంటున్న వాక్యంలో పట్టున్నవారి మాటలు నిజాలైకూర్చుంటాయి. జర జాగ్రత్త సుమా!

- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

మెదక్ జిల్లా సదాశివపేట లో అతి పెద్ద ఫ్యామిలీ వస్త్ర ప్రపంచం!

సౌత్ ఇండియన్
షాపింగ్ మాల్
ఫ్యామిలి షాపి

డిస్కౌంట్ ధరలతో ...!
పిల్లలు నుంచి పెద్దలు వరకు అందరికి అవసరమయ్యే అన్ని రకముల వస్త్రాలు
లభించే ఒకే చోటు!

బస్టాండ్ వెనుక, సదాశివపేట, మెదక్ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.



## ... సాతాను బోధకులకు ఇదో అస్త్రం !


# 'చప్పట్లు కొట్టి దేవున్ని మహిమపరచండి'

**ప్రసిద్ధులనుకునే అలాంటి బోధకుల ఫోటోలతో సహా ప్రచురిస్తాం! 'సత్యము' ఎలా మహిమపరచమంటుందో వివరిస్తాం!! రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లు మిస్సవకండి!!!–** బ్రదర్ వైకెయార్

(మొదటిపేజీ తరువాయి)

ఎవరెలావున్నా, ఎవరేమనుకున్నా ఎన్నికైనవారు దేవుని చిత్తప్రకారమే ఎన్నికైనారని బైబిలు చదువు వారు సులువుగా ఆకళింపు చేసుకోగలరు. దేవునికి సర్వసృష్టి పైనను అధికారముందంటే ఆస్తికులకు (దేవుని నమ్మువారు) ఎటువంటి ఆక్షేపణ ఉండదు. దేవుడే మానవుల రాజ్యంపైన అధికారని, ఆయన ఎవనికి ఇస్తే వారికే అధికారం ఉంటుందని పైనున్న లేఖన భాగం స్పష్టం చేస్తుంది. దేవుడే అలా ఏర్పాటుచేస్తే కొందరు నాయకులు అక్రమాలకు పాల్పడుదురెందుకని అను మానం రావడం సహజం. ఎన్నికలప్పుడు వారు గెలవక ముందు హృదయంలో ప్రజలపట్ల ఎంతో కొంతశాతం యదార్థత కలిగివుంటారు. ప్రజలకేమైనా చేయాలి అనే మంచి ఆలోచనలే కలిగి వుంటారనే విషయం సత్యదూరం కాదు. ప్రచారం మొదలుపెట్టినప్పటి నుండి గెలుచువరకు అందరిని కలుపుకుంటూ పోతారు. అందరివాడనని ప్రకటించుకుంటారు. గెలిచిన తరువాత వారిలో గల మిగిలిన శాతం మంచి చేద్దామన్న ఆ కొంత శాతాన్ని అనిచివేస్తుండుట అనేకుల్లో చూడగలుగుతున్నాం లేక వింటున్నాం. అప్పుడే వారి అసలు స్వరూపాలు బయలుపడ్తాయి. దేవునికి ఇవన్నియును తెలియును. ఆయన అంతరంగములనెరిగినవాడు. వీరు అలాంటివారని తెలిసినా దేవుడు ఎందుకు వారిని గెలిపించారు అన్న సందేహం రావచ్చు. దేవునికి అందరూ పిల్లలే గనుక ప్రేమ చూపుచూ వారు మారాలని, మారి మిగిలిన తన పిల్లలందరికి మేలు చేయాలని ఆశించుట దేవుని సర్వోన్నతత్వానికి ఎంతైనా తగును. ఆ విధంగా అందరిలోనూ తన నామానికి మహిమ తెచ్చుకోవాలని దేవుని కోరిక. ఆ కోరిక తీరాలంటే క్రైస్తవులు పై విషయాలను గమనించి వాటిని ఉపమానాలుగా తీసుకొని దేవుని వాక్యంతో లోకానికి బోధించాలి. బోధ విన్నవారికి అందున్న యదార్థతను గమనించి సర్వోన్నతుడైన దేవుని మహిమ పరచాలి. ఈ లోకంలో దేవుడు కోరేదిదే! ఎందుకంటే లోకానికి చెడు చేస్తున్న పాలకులనైనా, దుష్టులనైనా దేవుడు వెంటనే చావాలని కోరరు. ఈ లోకంలోనే శరీరధారులైన మనుష్యుల్లోనే చెడిపోతున్న తమ పిల్లలను చంపే నైజం కనబడదు. బాగు చేయుటకు ప్రయత్నిస్తూనే ఉంటారు. చెడిపోయి దుష్టత్వాన్ని తామైనా లేక మిగిలిన వారు తట్టుకోలేనంత పరిస్థితి వచ్చినప్పుడు మాత్రమే తమ పిల్లల్ని తామే చంపే తల్లిదండ్రులను గూర్చి పత్రికల్లోను, మీడియాలోను అప్పుడప్పుడు చూస్తుంటాం. శరీరధారులైన మనుష్యులోనే ఇట్టి విధమైన ప్రవర్తన కనబడగా ఆత్మయైన దేవునిలో ప్రవర్తన మరెంతో సర్వోన్నతంగా కన్పడుతుందన్నది నమ్మాలి. కాబట్టే అట్టి దైవ వ్యతిరేకమైన ప్రవర్తన కలవారు మార్పు చెందుటకు దేవుడు ఎంతో అవకాశం ఇస్తాడు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వారెందరో కూడా చరిత్రలో గలరు.

ఘనపరచుబడుచున్నారు. ఆనాడు ఆయన మానవునిగా మనతో సమానానుభవం కలవానిగా జీవిస్తూ దైవత్వం ఎలా ఉంటుందో చూపిన ప్రేమామయుడు. మానవు లందరును దైవతత్వంలో ఎలా జీవించవచ్చో మార్గం చూపిన మహామనిషే ప్రభువైన యేసుక్రీస్తు .




ఆయన ద్వారా స్థాపించబడిన దేవుని రాజ్యం ఆనాటి నుండి ఈనాటి వరకు అప్రతిహతంగా కొనసాగుతుంది. పైన లేఖనంలో వ్రాయబడినట్లు దానికెన్నటికినీ నాశనము కలుగదు. ఆ రాజ్యంలో పాలివారైన క్రైస్తవులెందరో తమ తమ జీవితాలలో గల చెడు స్వభావాలు నిర్మూలించబడి క్రొత్త జీవితాలు జీవిస్తూ సజీవ సాక్షులుగా ఉంటున్నారు. వారు మరనేకులకు ఆశ్చర్యం కలిగించువారిగా, క్రీస్తుకు సజీవ సాక్షులుగా నేడు లోకంలో కనుబడుట క్రీస్తును ప్రకటించుట సుమా ! వారిలో ఎవరిని కదిపినా ఒక సజీవ సాక్ష్యం బయలుపడుతుంది. ప్రేమ అన్నింటిని కప్పునని, ప్రేమ నిత్యం నిలుచునని చెప్పిన ప్రభువైన యేసుక్రీస్తు సజీవ దర్పణాలే అనేక క్రైస్తవ జీవితాలు, క్రైస్తవులైనందుకు శ్రమను అనుభవిస్తే దానిని బట్టియే దేవుని మహిమ పరచాలనే అత్యద్భుత లేఖన భాగాన్ని వెరవేర్చుటకు ఇష్టపడువారే నిజ క్రైస్తవులు ,క్రీస్తును క్రీస్తుగా ఎరిగిన వారి జీవన విధానాలే వేరుగా ఉంటాయి. క్రీస్తును అంగీకరించుట అంటే మనస్సు మారుటే ! తమ మార్గం మార్చుకొనుటే అని గ్రహించాలి. మన ప్రభువైన యేసుక్రీస్తు వ్రాయబడిన విధంగా పోవుచున్నాడని వ్రాయబడింది. దేవుని ఉద్దేశ్యం ప్రవక్తల ద్వారా వ్రాయబడిందని,

ఆయన ఆ విధంగానే జీవించారని, క్రీస్తు తరువాత తరం వారు ఆయనను గూర్చి సాక్ష్యం వ్రాసారు. మరి మనం ఎలా పోతున్నామో ఆలోచించుకోవాలి. దేవుడు మన గూర్చి కూడా వ్రాసి ఉంటాడనుటకు సందేహమక్కరలేదు. తన కుమారుని గూర్చి వ్రాసిన దేవుడు మన గూర్చి వ్రాయడా ? తప్పక వ్రాస్తాడు. దేవుని చిత్తం ప్రకారం వ్రాయబడిన విధంగా అనగా ఆత్మ నడిపింపు ద్వారా మనం కూడా జీవించాలి. అపుడే మనం కూడా సర్వోన్నతుని పిల్లలమై ఉంటాము. దేవునియందు భయభక్తులు కలిగి జీవించాలి. దేవుని యెడల యేసుక్రీస్తు అలా జీవించునట్లు వ్రాయబడి సాక్ష్యం కలిగి వున్నారు. అందుకే నేటి ప్రపంచంలో మరెవ్వరికి లేని, రాని అధికృత గలవారై శక పురుషునిగి కీర్తించబడుతున్నారు. ఏమి చెప్పాలన్నా, ఏమి చేయాలన్నా ఆయన శకాన్ని బట్టియే చెప్పాలి. లేఖనాలను బట్టి, లోకాన్ని తన క్రీస్తు శకం ద్వారా శాసించుటను బట్టి ఆయన సర్వం మీద ఉన్నతునిగా కనుబడుట వలన ఆయనను సర్వోన్నతునిగా భావించుట అతిశయోక్తి కానేరదు. ఆలోచించండి!

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోళికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇందుకు భిన్నంగా చాలామంది ఇతరుల గ్రంథాలు, విశ్వాసుల జోలికెళ్తూ వివాదాలకు కారణమౌతున్నారన్నది వింటున్నాం. ఇది లేఖన వ్యతిరేకమన్నది బైబిల్లో పట్టున్నవారిమాట. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. మీరు వ్రాసిందాన్నిబట్టి మరింత వివరణ తదుపరి పేపర్లలో ఇస్తాం.**

**-ఎడిటర్**



**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్**
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటీ,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో

**వాక్యాన్వేషణ**

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222

## ...ఇవా దేవుని సేవలు?!

**● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ?**

**● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?**

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్

## 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్' (క్రీస్తు సంఘము) దుర్బోధలు ?!

● ఇతర డినామినేషన్లవారు నరకానికి వెళ్తారు. వీరే ఎత్తబడే సంఘస్థులు?

● వీరి దగ్గరకి ఇతర డినామినేషన్లవారొస్తే వారికి 'మళ్లీ' బాప్తిస్మాలిస్తారు?

● ఇలా అనేక రకాల వాదాలు చేస్తుంటారు.. తమదే సత్యమంటారు. సత్యము మీకు తెలిస్తే ఆ తెలిసిందేంటో రాసి ఇవ్వండి అనడిగితే రికార్డుగా ఎవరూ రాసివ్వరు.

● వీళ్లకు వీళ్లే మీటింగులు పెట్టుకుంటూ ఆ మీటింగుల్లో సొంత డబ్బా కొట్టుకుంటుంటారు. వారికి తెలిసినవే మళ్లి మళ్లి వారికి వారే చెప్పుకుంటుంటారు, గొప్పలు పోతుంటారు.

● ఇతరులు చెప్పిన వాక్య వివరణ తప్పంటారు. అయితే సత్యమేంటో మీరే చెప్పండి అనంటే అందుకు సంభందించిన వివరణలు పూర్తిగా చెప్పలేక ఉత్తుత్తినే పెడబొబ్బలు పెడుతుంటారు. అనవసరంగా అరుస్తుంటారు.

ఇంకా.. ఇంకా.. ఎన్నో రకాలుగా 'క్రీస్తు సంఘం' పై తమ అనుభవాలను చెబుతుంటారు ఇతర క్రైస్తవ సంఘస్తులు. దీనంతటిపై బ్రదర్ వైకెయార్ వివరణ ఇవ్వనున్నారు. బ్రదర్ వైకెయార్ రాతలు, మాటలు, బోధల ద్వారా అనేకుల బండారం బయట పడుతూనే ఉంది. ఇప్పుడీ సంగతులపై మాబోటి అనేకుల స్పందననుబట్టి బ్రదర్ వైకెయార్ దృష్టి సారించారని తెలిసి సంతోషిస్తున్నాం. 'క్రీస్తు సంఘాల్లో' ప్రముఖులుగా చలామణి అవుతున్న ఎందరో బోధకుల బోధల్లోగల బండారాన్ని బ్రదర్ వైకెయార్ బహిర్గతం చేయనున్నారని తెలిసి ఆయనకు అభినందనలు చెబుతున్నాం.

క్రీస్తు సంఘం బోధల్లో ఏది సత్యం? ఏదసత్యం? అన్నది అతి త్వరలోనే బ్రదర్ వైకెయార్ రాతలను బట్టి మరింత తేటతెల్లంగావాలని ఆశిస్తూ ప్రార్థిస్తున్నాం. – వాక్యాసక్తిపరులు, రెండు తెలుగు రాష్ట్రాలు.

## 'క్రైస్తవనాడు' (ఎ.పి.) ప్రధాన కార్యాలయం అడ్రస్సు మారింది. పాఠకులు గమనించగలరు!

తండ్రియైన దేవుని ప్రేమ, మన ప్రభువైన యేసుక్రీస్తు కృప, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతో 'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పటినుండి 10వ, సంవత్సరంలో ప్రవేశించిన ఇప్పటివరకు మనుష్యుల దయను కూడా పొందుతూనే ఉంది. ఇకపై కూడా అట్టి విధంగానే 'క్రైస్తవనాడు' ముమ్ముందుకు సాగేందుకు పాఠకులైన మీ ప్రార్థనా సహకారాలూ ఎంతో అవసరం. 'క్రైస్తవనాడు' ప్రారంభించబడిన క్రీ.శ. 2006వ, సంవత్సరం నుంచి ఇప్పటివరకు అద్దెకున్న 6 అడ్రస్సులనుంచి మీకు అందించబడింది. ఇప్పటినుంచి ఈ క్రింది ఇవ్వబడిన 7వ, అడ్రస్సునుంచి ఇకపై మీకందించబడుతుంది. ఇదికూడా అద్దెకున్నదే. పాఠకులు గమనించి ఎప్పటివలె సహకరించగలరని మరోసారి కోరుతున్నాం. అడ్రస్సు : 13-410/1/2, అంబేద్కర్ నగర్, ఆరిలోవ, విశాఖపట్నం - 530 040.

'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయానికి పర్మనెంట్ అడ్రస్సు కొరకు పాఠకులు తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. ప్రభువు చిత్తమైతే మనందరి ప్రార్థనా సహకారాలను బట్టి 'క్రైస్తవనాడు' పేపరుకు పర్మనెంట్ అడ్రస్సు అతి త్వరలోనే లభిస్తుందని ఆశిస్తున్నాం. ఆశపడే ప్రాణాన్ని తృప్తిపరచే దేవున్నే మనం కలిగున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. - ఎడిటర్

'క్రైస్తవనాడు' పేపరు 'సంచలనం' ఆర్టికల్స్‌తోబాటు గత సంవత్సరాల నుంచి విశాఖ కేంద్రంగా వెలువడిన 'క్రైస్తవనాడు' పేపర్లలో గల 'సంచలనాత్మక' బైబిలు వివరణలున్న ఆర్టికల్స్‌ను కలుపుతూ ఓ ప్రత్యేక 'క్రైస్తవనాడు' విడుదలవబోతోంది! అతి తర్వలోనే అది విడుదలయ్యేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని మనవి. సంచలనాత్మక వివరణలన్నీ సత్యానుకూలంగానే ఉంటూ దుర్బోధకుల నోళ్లు మూయిస్తాయి.. తిరిగి ప్రశ్నించలేని విధంగా ఆ వివరణలు ఉంటాయి. అందుకు మునుపటి 'క్రైస్తవనాడు'ల్లోని రచనలే సాక్ష్యాలు. దుర్బోధకులు ఎంతటివారైనా వారు దేవుని యెదుట అనగా వాక్యం యెదుట తమ్మును తాము తగ్గించుకొంటారన్న ఆశ కలిగిన పాఠకుల మాటలే మాకోబలం

– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక




# అన్యాయం

**లో**కాన అన్యాయమంటే న్యాయము కానిదని చెబుతారు. దానివల్ల జరిగే పరిణామాలు ఒక్కొక్కరి జీవితాన ఒక్కోలా ఉంటాయి. వాటివల్ల కొందరు పాఠాలు నేర్చుకుంటే మరికొందరు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతుంటారు. ఏదేమైనా 'అన్యాయం' జరిగిన వారిని చూచి సానుభూతితో స్పందించే వారు నేడెక్కువగానే ఉన్నారు. అందుకు సంతోషం. అలా స్పందించే వారెక్కువలేని రోజులు గతంలో అనేకమున్నట్లు చరిత్ర చెబుతుంది. అందుక్కారణం ఆయాకాలాల్లో పాలకుల్లో గల వైఖరే. దాన్నెదిరించే తెగువ అప్పటి వారికి లేకపోవచ్చు. నేడు మనకట్టి స్థితిగాని పరిస్థితులుగాని లేవు. ఇందుకు నిదర్శనంగా దేశాన జరుగుతున్న సమ్మెలు, చర్చలు, దీక్షలను చూస్తున్నాం. 'అన్యాయం' జరిగిందనే విషయం బయటపడడంతోటే నాయకులు, వారి అనుచరులు, జనం వీధుల్లోకొచ్చేస్తున్నారు. గగ్గోలు పెట్టేస్తున్నారు. 'అన్యాయం' జరిగేందుకు గల కారణం ఎరిగి మరి భవిష్యత్తులో జరగకుండేట్లు ఏంచేయాలన్న దానిపై మాత్రం ఎవరూ ఏకీభవించట్లేదు. అందుకు తగ్గ చర్యలు తీసుకొనుటలో సఫలీకృతులవట్లేదు. ఈ స్థితి మారాలి. 'అన్యాయం' తెలియాలంటే ఎవరో ఒకరు దాన్ని అనుభవించాలి. మరెవ్వరూ భవిష్యత్తులో అలా అన్యాయానికి గురికారాదన్న సంకల్పంతో అందరూ ఏకీభవించాలి. అపుడే 'భావితరాలు' అన్యాయమంటే ఎంటో ఎరుగని తరాలుగా ఉంటాయి. అదే మనం మన తర్వాత తరాల వారికిచ్చే కానుక కావాలి. వారసత్వ సంపదలో ఇటువంటివెన్నో చేరాలి.

ఇక ఆధ్యాత్మికంగా చూస్తే దేవుడు దీర్ఘశాంతుడై ఎన్నో వందల సంవత్సరాలు వేచి, తమ తోటి జనాంగానికి ప్రకటించేందుకు రాజులు, యాజక, పండిత, పామరులను ఏర్పరచుకొని వారిచే తన చిత్తాన్ని వ్రాయించి భద్రపరచారు. అది నేడు మన చేతుల్లో బైబిలు రూపాన ఉంది. దాన్ని చదివి గ్రహించకపోవుట, నేర్చుకొనుటకు ఉత్సుకత చూపకపోవుట, ధ్యానించకపోవుట, తదనుగుణంగా జీవించకపోవుట మరెంతో 'అన్యాయం'! అవునోకాదో ఓసారి ఆలోచించండి. దేవుడు దీర్ఘశాంతుడేగాని శాశ్వతశాంతుడు కారు. దైవోగ్రత మీదకు రాకముందే జాగ్రత్తపడి బైబిలును నేర్చుకోవాలి. తద్వారా దేవుడెట్టి మహిమ, శాంతి సమాధానాలు, ఐశ్వర్యానందాలు ఇస్తారో ప్రత్యక్షంగా జీవితాల్లో చూడగలం. ఇది నాబోటి వారనేకుల సాక్ష్యం. బైబిలు ద్వారా దేవుని ఎరుగుట మనకెంతో ఆశీర్వాదం. తద్వారా మనం 'అన్యాయానికి' బహుదూరం! అందుకు 'దేవునికి స్తోత్రం'.



(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పు చేర్పులతో మరలా ఇవ్వడమైంది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం


బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



**ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచియున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు ★**

**కో**టానుకోట్ల నక్షత్రాలున్న ఈ విశాల విశ్వంలో మన భూమిలాంటి గ్రహం మరెక్కడైనా ఉందా? ఉంటే దాని మీద కూడా మనలాంటి జీవులెవరైనా ఉన్నారా? ఇంతవరకు ఈ ప్రశ్నలకు సరైన జవాబు ఎవరి దగ్గరా లేదు. అలా అని ఏదైనా గ్రహం కనిపిస్తే గబుక్కుని వెళ్లి చూసొచ్చేయడం, మన పొరుగింటికి వెళ్లినంత సులభంకాదు. ఎందుకంటే అంతరిక్షంలో నక్షత్రాల మధ్య, గ్రహాల మధ్య అంతులేని దూరాలు ఉంటాయి. మన సూర్య కుటుంబంలో మన పొరుగున ఉన్న గ్రహాల దగ్గరకి కూడా మనం ఇంతవరకూ వెళ్ళలేకపోవడానికి కారణం అదే. అలా అని వెతకడం మానలేం కాదా. అందుకనే అంతరిక్ష పరిశోధకులు ఓ సరికొత్త పరికరాన్ని అంతరిక్షంలోకి పంపారు. దాని పేరు 'కెప్లర్'.



ఒక విధంగా చెప్పాలంటే ఇది అంతరిక్షంలోకి తొంగి చూసే కన్నులాంటిది. ఇందులో ఓ పెద్ద టెలిస్కోపు ఉంటుంది. ఇంకా కంప్యూటర్లు, డిజిటల్ కెమేరా, సూర్యకిరణాలతో పనిచేసే బ్యాటరీల లాంటి పరికరాలు ఉంటాయి. మన భూమి వెనగ్గా ఉంటూ ఇది కూడా సూర్యుని చుట్టూరా తిరుగుతూ ఉంటుంది. అలా తిరుగుతూనే సుదూరంగా ఉంటే నక్షత్రాలను చూస్తూ, వాటి చుట్టూ ఏమైనా గ్రహాలు తిరుగుతున్నాయా అనే విషయాన్ని పసిగడుతుంది. మరి అంత దూరంలో ఉంటే నక్షత్రాలే చిన్న చుక్కలా కనిపిస్తాయి కదా. వాటి చుట్టూ తిరిగే గ్రహాలను మాత్రం ఇదెలా చూస్తుందనే సందేహం వచ్చిందా? ఎలాగంటే ఏదైనా గ్రహం ఓ నక్షత్రం చుట్టూ తిరుగుతున్నప్పుడు ఆ నక్షత్రం నుంచి వచ్చే కాంతిలో కొంచెం తగ్గుదల కనిపిస్తుంది. ఆ మార్పుల్ని బట్టి ఏ నక్షత్రాల చుట్టూ గ్రహాలు తిరుగుతున్నాయో కనిపెడుతుందన్నమాట. అలా ఇది ప్రతి అరగంటకీ లక్ష నక్షత్రాలని నిరంతరం గమనిస్తూ, ఆ సమాచారాన్ని నమోదు చేస్తూ, భూమిపై ఉండే శాస్త్రవేత్తలకు సమాచారాన్ని పంపుతూ మూడున్నరేళ్ళపాటు తిరుగుతూ ఉంటుంది. మీ డిజిటల్ కెమెమా ఉందా? దాని మీద 8 ఎంపీ అనో, 10 ఎంపీ అనో రాసుంటుంది కదా. అది మెగా పిక్సెల్స్‌లో చెప్పే దాని సామర్థ్యం అన్నమాట. దాంతో పోలిస్తే కెప్లెర్‌లో ఉండే పెద్ద డిజిటల్ కెమేరా సామర్థ్యం ఎంతో తెలుసా? 98 మిలియన్ పిక్సెల్స్ సామర్థ్యం! ఈ కెప్లెర్ కన్ను ఎంత సునిశితమైందో తెలుసా? భూమ్మీద ఓ చిన్న పట్టణంలో ఓ ఇంటి గేటు మీద లైటును ఆర్పేసినా ఇది పసిగట్టగలరు. ఇలాంటి కన్నుతో అది ఏదైనా గ్రహం ఉనికిని కనిపెట్టగానే వెంటనే మనం దాని మీదకి రాకెట్ వేసుకుని వెళ్ళి చూసి రావచ్చేమో అనుకోకండి. అది సాధ్యం కాదు. ఎందుకంటే మనకి అతి దగ్గరగా ఉండే నక్షత్రమే నాలుగు కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. అంటే కాంతి వేగంతో (సెకనుకు 3,00,000 కిలో మీటర్లు) వెళ్ళినా నాలుగేళ్ళు పడుతుందని అర్థం. ఆ లెక్కన ఇప్పటి వరకూ మనం సాధించిన వేగాలతో అక్కడికి వెళ్ళడానికి వేలాది ఏళ్ళు పడుతుంది. మరైతే అలాంటి గ్రహం ఉనికి తెలిస్తే ఏం చేస్తారు? దాని నుంచి వచ్చే కాంతిని విశ్లేషించడం ద్వారా శాస్త్రవేత్తలు అది మన భూమిలాంటి గ్రహమేనా? దాని మీద జీవం ఉంగే అవకాశం ఉందా? అనే అంశాలను పరిశోధిస్తారు. నిజానికి ఇప్పటికే మన సౌరకుటుంబం వెలుపల ఎక్కడెక్కడో నక్షత్రాల చుట్టూ తిరుగుతూ ఉంగే గ్రహాల ఉనికి మనకి తెలుసు. ఇలాంటి గ్రహాలను 'ఎక్సో ప్లానెట్స్' అంటారు. ఇలాంటివి ఇంతవరకూ 342 ఉన్నాయని కనిపెట్టారు. కానీ వీటిలో దేనిలోనూ మన భూమి మీద ఉండేలాంటి వాతావరణం ఉన్న ఆనవాళ్ళు లేవు. ఇప్పుడు కెప్లెర్ అత్యాధునికమైన పరికరం కాబట్టి అది లక్షలాది నక్షత్రాలను చూస్తుంది. కాబట్టి మరిన్ని ఎక్సోప్లానెట్లను కనుగొనే అవకాశం ఉందని చెబుతున్నారు. బహుశా కొన్నేళ్లలోనే అచ్చం మన భూమిలాంటి వాతావరణం ఉండే మరో గ్రహం ఎక్కడైనా ఉందేమోనన్న ఆనవాలు చిక్కవచ్చు ! అందుకే మరి, కెప్లెర్ కన్ను మీద ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కలుగుతోంది. మానవ విజ్ఞానం ఆశ్చర్యంగొలుపుతోంది కదా! దీన్ని గూర్చి బైబిలు ఏమంటుందో క్రింది వాక్యంలో చదివితే బైబిల్ ఇంత గొప్పదా అని ఆశ్చర్యం కలుగక మానదు.

**ఇవి (విశ్వంలోనున్న నక్షత్రగ్రహ సముదాయాలు) ఆయన కార్యములలో స్వల్పములు. ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన గుసగుస శబ్ధముపాటిదే కదా. ★**

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB0001396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 8885362270

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601 / 9490266640

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1-15 అక్టోబర్ 2015

# దేహ విమోచనము

## Redemption of Body

ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము దత్తపుత్రత్వము కొరకు అనగా మన దేహముయొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము. **రోమా 8:23.**



బిషప్ ఎం.ఎ.పాల్

దైవజనుడైన పౌలు ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచినవారు, తమలోతాము మూలుగు చున్నారు అని వ్రాయుచున్నాడు. వారు దేని కొరకు మూలుగుచున్నారు? <u>దేహము విమోచన కొరకు</u> (Redemption of Body). దేహవిమోచన అనగా క్షయమైన ఈ శరీరం అక్షయతను ధరించుకొనే అనుభవం. ప్రభువైన యేసుక్రీస్తు మేఘమండలముల మీదికి వచ్చినప్పుడు మనము వధువు సంఘముగా ఆయనతో విందులో పాల్గొనే ఆ ఉన్నతమైన అనుభవం. ఈ లోకములో ఉన్నవారు కూడా మూలుగు చున్నారు. ఎందుకు? జీవితకాలమంతా ప్రయాసపడినా తమకు సంతృప్తి కలుగజేయని లోకసంబంధమైన వాటికొరకు. వారి మూలుగులు, సణుగులు ఆత్మను దుఖపరుస్తాయే గాని, వాటివలన ఏ ప్రయోజనము ఉండదు. <u>**మనోద్దుఃఖమువలన ఆత్మ నలిగిపోవును కదా!**</u> ఈలాటి సణుగులు, సంశయాల వలననే అరణ్య యాత్రలో ఇశ్రాయేలీయులలో అనేకులు కూలిపోయారు. లోకసంబంధమైనవి నిజమైనవి కావు, అవి శాశ్వతమైనవి కావు. ఈ లోకములో ఉన్నదంతయూ శరీరాశము, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవి. **1 యోహాను 2:6.** అయినా నేటి దినాలలో ప్రజలు నిరంతరము నిలుచువాటికొరకు ప్రయాసపడరు గాని, గతించిపోవువాటి కొరకు ఎంతో ప్రయాసపడుట శోచనీయం.

పాఠకులారా! దేవుని ప్రజలు ఆత్మలో మూలుగుచుండుట ద్వారా కలిగే ఆశీర్వాదమేమిటో గమనించండి. దైవజనుడైన పౌలు థెస్సలోనీకయ సంఘాన్ని గూర్చి ఇలా ప్రార్థిస్తున్నాడు. <u>**"మీ ఆత్మయు, మీ జీవమును, మీ శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితము గాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక" 1 థెస్స 5:23**</u> దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున నరుని సృజించాడు కదా! దేవుని మనస్సు కలిగియుండవలసిన నరుడు ఆదిదంపతుల అవిధేయతవలన పాపమునకు దాసుడై, క్రొత్త క్రొత్త పాపాలను కనిపెట్టి తన హృదయములో నింపుకుంటున్నాడు. అందువలననే <u>**"హృదయము మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది" అని యిర్మీయా "వ్యాధికలది"**</u> అని యిర్మీయా భక్తుడు చెప్పుచున్నాడు. అంతమాత్రమే కాక "నరుల హృదయతలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదని చూచాను'' అని దేవుడే చెప్పుచున్నాడు. అది. **6:5.** ఈ రోజుల్లో మానవుని హృదయస్థితి మరింతగా పాపపు మురికితో నిండియున్నది. అట్టి ఘోరహృదయముతోనే పుణ్యాము సంపాందించుకొని, స్వర్గమును చేరవలెనని మానవుడు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడు. <u>**"పాపము పరిహారింపడబకుండా స్వర్గధామము చేరుకొనట అసాధ్యము"**</u> అయినా అట్టి భక్తినే చేస్తూ నిత్యనరకానికి పాత్రులవుచున్నారు. కొందరు తెలిసి, తెలసి ఊబిలో దిగి, అనేకులను ఊబిలోనికి దింపుచున్నారు. ఎంత ఘోరమో ఆలోచించండి. మానవ నిర్మాణములో ఆత్మ (Spirit), జీవము (Soul), శరీరము (Body) అనునవి మూడు భాగములు. అలాగే రాబోయే నూతన సృష్టి నూతన అవకాశము, నూతన భూమి, నూతన యెరూషలేము అను మూడు భాగాలుగా ఉంటుంది. ఆత్మ దేవుని సంగతులను గ్రహిస్తుంది; జీవము మానవ సంబంధమైన సంగతులను గ్రహిస్తుంది. శరీరము లౌకిక సంగతులను గూర్చిన స్పృహ కలిగియుంటుంది. ప్రభువు రాకడ వరకు ఆత్మ, జీవము, శరీరము నిందారహితముగా కాపాడుకున్నవారే, ప్రభువు కాపాడునంతగా ఆత్మీయతలో ఎదిగినవారే <u>**కడవరి రక్షణ**</u> లేదా <u>**దేహవిమోచన**</u> పొందగలరని పరిశుద్ధ గ్రంథం సెలవిస్తుంది. విమోచింప శక్తిలేని భక్తిచేయుట వ్యర్థమని కూడా పౌలు పలుమార్లు హెచ్చరించాడు. కనుకనే <u>**"సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని" బ్రతిమాలుచున్నాడు. రోమా 12:1.**</u>

దేహవిమోచన కొరకు మూలుగుచున్న మనము సాధించునది ఏమిటి? మనము మూలుగుచున్నది మనుజాశలు, లోకాశల నిమిత్తము కాదు గాని, నిత్యరాజ్యము కొరకు మూలుగుచున్నాము. ఆ రాజ్యములో చేరుట వలన ప్రయోజనమేమిటి అని ఆలోచించేవారు లేకపోలేదు. <u>**నిత్యరాజ్యము - అది శాశ్వత రాజ్యము. ఆ రాజ్యమునకు అధిపతి దేవాదిదేవుడే. అక్కడ మరణము ఉండదు, దుఃఖము ఉండదు, వేదన ఉండదు, ఆకలిదప్పులుండవు, శాపగ్రస్తమైనదేదియు ఉండదు. ప్రతివాని కన్నుల భాష్పబిందువులు తుడిచివేయబడతాయి. దేవుని దాసులు ఆయన ముఖదర్శనము చేయుచు యుగయుగములు ఆయనతో జీవిస్తారు. ప్రకటన 21:4, 22:3,4.**</u>

ఎంతటి సంతోషకరమైన శుభవర్తమానమో ఆలోచించండి. కనుక విమోచన దినమువరకు అనగా ఆయన రాకడను తేరిచూచుచు, ఆయనను కలసికొనుటకు సమర్ధులమైయుండాలి.

కొందరు మనము నిత్యము దేహవిమోచన కొరకు మూలుగుచునే యుండవలెయునా? తిరిగి జన్మించాము కదా? నీతిమంతులుముగా తీర్చబడ్డాము కదా? సరిపోదా? అనుకుంటారు. ఈ ప్రశ్నలకు జవాబులను శ్రద్ధగా చదువువలెనని నా విన్నపము.

### 1. తిరిగి జన్మించుట
### (Regeneration)

ఈ అనుభవము పొందినవారు దేవుని కుటుంబములో సభ్యులౌతారు. "తన్ను ఎందరంగీకరించెదరో వారికందరికి అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.'' యోహాను 1:12

### 2. నీతిమంతులుముగా తీర్చబడుట
### (Justification)

మనము దేవునితో సమాధానము గలవారమై ఆయన సన్నిధిలో నిలచియుండు స్థితిని తెలియజేయుచున్నది. విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియున్నాము. రోమా 5:1.

### 3. ప్రత్యేకింపబడుట
### (Sanctification)

దేవుడు మానవుని తన కొరకు, తన ద్వారా పాపమునుండి ప్రత్యేకపరచుకున్నాడు. ఎందుకు? పరిశుద్ధమైన జీవితం అనగా దేవునికి ఇష్టమైన జీవితం జీవించాలని. "పరిశుద్ధతలేకుండా ఎవడును ప్రభువును చూడలేడు'' హెబ్రీ 12:14. పాపమునుండి ప్రత్యేకింపబడుట ద్వారా ఒక వ్యక్తి గుణగణాలు పూర్తిగా మార్పునకు గురి అవుతాయి. అనగా అతడు దేవుని గుణాతిశయములను ప్రత్యక్షపరుస్తాడు.

### 4. దత్తపుత్రాత్మ
### (Spirit of adoption)

దత్తత స్వీకారం ద్వారా ఒక వ్యక్తి కుటుంబములో నూతన స్థానాన్ని పొందుతాడు. అనగా అతడు "దత్తపుత్రుడవుతాడు, అతడు చట్టపరమైన వారసుడు అవుతాడు.

దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు; అనగా ఆత్మచేత నడిపింపబడువారు దత్తపుత్రాత్మను పొందియున్నారు. రోమా 8:14, 15.

దత్తత ద్వారా కుమారులమైన మనలోనికి నాయనా! తండ్రీ! అని మొరపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు పంపెను. గలతీ 4:6. ప్రియులారా! ఈ ఆత్మ మన పక్షమున విజ్ఞాపనము చేయగా మనము మూలుగుచున్నాము. దత్తపుత్రత్వము పొందలేనప్పుడు దేహవిమోచన అసాధ్యము అని లేఖనములు సెలవిస్తున్నాయి.

### 5. విమోచనము
### (Redemption)

అత్యున్నతుడైన దేవుని పిల్లలమై, దత్తపుత్రాత్మను పొంది ఆయనకు వారసులమైన మనము; దేహములో నివసించుచున్నంతకాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని ఎరిగియుండి; దేహమును విడిచి పెట్టి ప్రభువునొద్ద నుండుటకు ఇష్ట పడుచున్నాము (2 కొరింథి 5:7,8). నిరంతరము దేవుని సన్నిధిలో నివసించాలనే ఆశ మనలను తొందర చేయుచుండగా ధైర్యము గలవారమై దేహవిమోచనము కొరకు కనిపెట్టుచున్నాము. ఇది దత్తపుత్రత్వమునకు క్రియారూపక సాదృశ్యము. కుమారులు, కుమార్తెలు అని పిలువబడుచున్న మనము దేహవిమోచన ద్వారా నిజమైన వారసులమవుదుము. ఇది శుభప్రదమైన నిరీక్షణ. ఇట్టి నిరీక్షణ గలవారమై మనము భక్తిలో ముందుకు సాగాలి.

పాఠకులారా! మనము మూలుగుచున్నది, మూలుగవలసినది దేనికొరకో అర్ధమైనది కదా! దైవజనుడైన పౌలు సెలవిచ్చినట్లుగా మనము దత్తపుత్రత్వము కొరకు, తద్వారా పొందబోవు దేహవిమోచనము కొరకు మూలుగుచున్నాము. దేవునికి స్తోత్రం!

ఇప్పటివరకు మనుష్యులే మూలుగుచున్నారు అని మనకు తెలుసు. కానీ సృష్టి యావత్తు మూలుగుచున్నదని రోమా 8:20-22లో చదువగలము. సృష్టిమూలుగుట, ప్రసవవేదన పడుట ఏమిటి? దేనికొరకు? నాశనమునకు లోనైన దాస్యములోనుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణ గలదై స్వేచ్ఛగా కాక, దానిని లోబరిచిన వాని మూలముగా వ్యర్ధపరచబడెను గనుక సృష్టియావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచూ ప్రసవవేదన పడుచున్నదని ఎరుగుదుము. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మూలుగుచున్నది. ఆ మూలుగు ఎలా ఉన్నది అంటే ప్రసవవేదనపుడు తల్లి మూలుగు వలె ఉన్నది. దేనికొరకు ఈ ప్రసవవేదన అని అడిగితే, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణతో. గమనించారా! కుమారత్వములోని ఉన్నతమైన అనుభవము లోనికి మనము నడిపించబడాలని, సృష్టి యావత్తు మూలుగుచున్నది. ప్రియులారా! మనము ఎంత శ్రేష్టమైన వారమో ఆలోచించండి.

మూలుగుచున్న వారిలో మరియొకరు 'పరిశుద్ధాత్మ దేవుడు'. ఉచ్చరింపశక్యము కాని మూలుగులతో ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచు, దేవుని చిత్తప్రకారము, పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. రోమా 8:26,27. పరిశుద్ధులు సంపూర్ణులగుట ద్వారా వారు తన మహిమలో ప్రవేశింపవలెనని ఆత్మ విజ్ఞాపన చేయుచున్నాడు. దేవుడు తనను ప్రేమించిన వారిని పిలిచాడు; పిలిచిన వారిని నీతిమంతులనుగా తీర్చాడు; నీతి మంతులనుగా తీర్చిన వారిని మహిమపర్చాడు అని రోమా 8:28,29,30లో వ్రాయబడింది. ఈ మహిమ పరచబడటం అను అనుభవం యేసుక్రీస్తును విశ్వసించిన ప్రతి ఒక్కరి జీవితపు చివరిఘట్టం. అపోస్తలుడైన పౌలు మాకు ఎదురైన శ్రమలను, నిందలను తప్పించుకోవాలని మేము ప్రయత్నించుట లేదుగాని, అగ్నివంటి శ్రమలనైనను భరించుటకు మేము సిద్ధముగా ఉన్నాము. ఆలాగు సిద్ధపడుటకే మేము మూలుగుచున్నామని సెలవిస్తున్నాడు. సాధారణముగా శ్రమలు తప్పించుకోవాలి గాని, సహించుటవలన ప్రయోజనమేమిటి? అని ఒక వ్యక్తి ప్రశ్న! ప్రియులారా,! యేసుక్రీస్తు దేవుని కుమారుడైయుండి కూడా శ్రమలు సహించి, విధేయత నేర్చుకున్నాడు. శ్రమలు మనకు విధేయత నేర్పుతాయి. అవిధేయత వలన మానవునికి మరణము ఎలా సంప్రాప్తమైందో, విధేయత వలన నిత్యజీవము అనుగ్రహింపబడినది. ఆ నిత్యజీవపు అధిపతి ప్రభువైన యేసుక్రీస్తు. పరిశుద్ధులు శ్రమలకు భయపడక, విసుగక, సహిస్తూ సంపూర్ణులవ్వాలని, అంతమందు వారు మహిమ పర్చబడాలని అనగా నిత్యమహిమలో చేర్చబడాలని పరిశుద్ధాత్ముడు మూలుగుచున్నాడు.

స్నేహితులారా! 'మూలుగుట' అను అనుభవములో ఇమిడియున్న దేవుని ఉన్నతమైన ఆలోచనను గూర్చి చదివారు కదా! మరి మీరు వేటికొరకు, దేనికొరకు మూలుగుచున్నారు? లోకసంబంధమైన వాటికొరకా? నిత్యత్వపు విలువల కొరకా? మీరు దత్తపుత్రత్వము కొరకు, దేహవిమోచన కొరకు, మహిమలో ప్రవేశము కొరకు నిత్యము మూలుగుచుండవలెనని, పరిశుద్ధాత్ముడు మీకు సహాయము చేయవలెనని నా ప్రార్థన.

<u>ప్రార్థనా ఫార్ములా</u>

లోక రీతిగా మనము పొందిన వాటిని బట్టి స్తుతి చెల్లిస్తాము. ఆత్మీయులైనవారి స్థితి దీనికి భిన్నంగా ఉండాలి. అడిగి, స్తుతించి, పొందుకొని, దేవునిని స్తుతించాలి. అపోస్తలుడైన పౌలు ఇలా వ్రాస్తున్నాడు - దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి'' (ఫిలిప్పీ 4:6). మనము ఏదైనా దేవున్ని అడిగి దానిని బట్టి దేవునికి వందనాలు చెల్లించాలి. దేవుడు మన హృదయ వాంఛలను తీరుస్తాడు. ప్రార్థనకు అనుసంధానమైన స్తుతి దేవుని మీద మనకున్న బలమైన విశ్వాసానికి సూచన. దేవుడు అడుగువాటి నెల్లను దయ చేయువాడు అని నమ్మువారు వెంటనే స్తుతి చెల్లిస్తారు. కాబట్టి అడిగిన వాటిని పొందకముందు ఒక స్తుతి', వాటిని పొందిన తరువాత 'మరొక స్తుతి' చెల్లించాలి.

**రక్షణ టివి కుటుంబం(?), పరిచర్యల్లో భాగస్వాములు అవాలంటే పరిశుద్ధాత్ముడు ప్రేరేపించాలా?! ఇదేం చోద్యం! ఇదే తరహాలో టివిల్లో చెబుతు విశ్వాసుల్ని తమవైపు త్రిప్పుకునేందుకు పోటీ పడుతున్నవారెక్కువైపోతున్నారు. అవునా? కాదా? ఆలోచించండి! - బ్రదర్ వైకెయార్**

### 33వ, యేట ప్రవేశించిన
### దివంగత క్రైస్తవనాయకుడు రెవ.బిజెవి ప్రసాద్ స్థాపించిన

# క్రైస్ట్ సాల్వేషన్ చర్చి పరిచర్యలు!





రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్



బి జె వి ప్రసాద్ సతీమణి శ్రీమతి అమ్మాజి



కార్యక్రమాన్ని ఆద్యంతం ఓ క్రమంలో నడిపిన రెవ.ఎల్ ఎం పి ఎస్ కుమార్

**అడ్డురోడ్డు, విశాఖ జిల్లా :** దివంగత క్రైస్తవ నాయకుడు, ఫెలోషిప్ అధ్యక్షుడు, అనేకమంది కాపర్లను, విశ్వాసులను ప్రభువునందు నడిపించిన రెవ.బి.జె.వి.ప్రసాద్ స్థాపించిన 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్' పరిచర్యలు 33వ, ఏట ప్రవేశించాయి. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని సువార్త సభలు జరిపారు ఆయన కుమారుడు రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్, మరియు సంఘస్తులు. కార్యక్రమంలో డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్ తల్లి శ్రీమతి అమ్మాజమ్మ సేవలో తన భర్త, తాను ఎన్ని శ్రమలనెదుర్కొన్నామో, ఎన్ని అవమానాలు భరించామో చెప్పారు. అలాంటి శ్రమల్లోంచి తమని దేవుడు ఏ విధంగా పైకి లేపారో గుర్తుచేసుకున్నారు. పిల్లల్ని దేవునిలో పెంచేందుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో, అన్నది ఆమె తెలిపిన విధానం నేటి సేవకులెందరికో మాదిరి.

రెవ.డా.బి.జె.వి.ప్రసాద్ సమకాలీనులు, ఆయనతో సేవలో మమేకమై నడిచిన సేవకులు, ఆయన మార్గదర్శకత్వంలో ఎదిగిన కాపర్లు, విశ్వాసులు అందరు ఆయన్ని ఈ సందర్భాన గుర్తుచేసుకున్నారు. 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు కూడా ఆయనతో తనకుగల అనుబంధాన్ని పంచుకున్నారు.


రెవ.బి.జె.వి. తనయుడు ప్రస్తుత క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్‌ల కాపరి రెవ.డా.డేవిడ్ కిరణ్ కుమార్ అందరికి కృతజ్ఞతలు చెప్పారు. ఇట్టి సేవనిచ్చి ప్రభువు చెంతకేగిన తండ్రిని, సేవలో కన్నీటి ప్రార్థనలతో నడిపించిన తల్లిని తలచుకున్నప్పుడు కన్నీటి పర్యంతమయ్యారు. సంఘస్తులను గూర్చి చెబుతూ వారు అన్ని విధాల తమకు అందిస్తున్న సహకారాన్ని గురించి కొనియాడారు. తాను ఈమధ్యే అమెరికా వెళ్లానన్నారు. అక్కడ ఎవరికీ దక్కని ప్రసంగం చేసే అవకాశం తనకు దక్కుట దేవుని కృపేనన్నారు. రాబోవు రోజుల్లో సేవను మరింత విస్తృతపరుస్తూ మరనేకులకు సహకారిగా ఉండాలన్నదే తన కోరికన్నారు రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్.

**బి జె వి గూర్చి తమ అనుభవాలు పంచుకుంటున్న స్థానిక కాపర్లు**










సెప్టెంబర్‌లో క్రైస్ట్ సాల్వేషన్ చర్చి వార్షికోత్సవం, అక్టోబర్‌లో రెవ.బిజెవి ప్రభువునందు నిద్రించడం దేవుడు ఆయనకిచ్చిన భాగ్యం. తనచే స్థాపించబడిన 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్' వార్షికోత్సవాన్నినాడు చూచి, మరుసటి నెల ఆయన నిద్రించారు. ఆలోచిస్తే ఏకొందరికో అలాంటి అవకాశముంటుంది. అట్టివారిలో రెవ.బిజెవి ప్రసాద్ ఉన్నారన్నది సంఘస్తుల ఆశీర్వాదకర చర్చల్లో భాగం. అవును కదా! ఆయన అక్టోబర్‌కు బదులు వార్షికోత్సవ నెల సెప్టెంబర్‌కు ముందే చనిపోతే.. వార్షికోత్సవ సంవత్సరాన్ని చూడలేకపోయేవారు. కాని, ప్రభువు ఆయనకు ఆ అవకాశాన్ని ఇచ్చారు.

రెవ.ఎల్ ఎం పి ఎస్ కుమార్ ఆద్యంతం ఓ క్రమంలో కార్యక్రమాన్ని నడిపారు. కాపర్లు మోజెస్, జాషువారాయ్, సుందర్రావు తదితరు పాల్గొని తమకు 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్' వ్యవస్థాపకులు రెవ.బిజెవి ప్రసాద్, వారి కుటుంబీకులు, వారి కుమారుడు ప్రస్తుత నాయకుడు రెవ.డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్‌తోగల అనుబంధాన్ని పంచుకున్నారు.

## వివాదంలో రెవ.డా.పి.యేసుపాదం తదితరుల భూములు!

## 'ఆస్తుల రక్షణ' కై క్రైస్తవనాయకుల పాట్లు!



గత ప్రభుత్వం విశాఖలో ఇతరులతో బాటు క్రైస్తవులకూ భూముల పందేరం చేసింది. ఆ యా భూములు నేటికీ నిరంవయోగంగా ఉన్నాయి. దీనిపై సంవత్సరాల తరబడి వివాదాలు, చర్చలూ నడుస్తూనే ఉన్నాయి. తుదకు మొన్నీమధ్యే ప్రస్తుత ప్రభుత్వం వాటిని వెనక్కితీసుకునేందుకు నిర్ణయించిందని తెలుస్తోంది. దాంతో బెంబేలెత్తిన క్రైస్తవనాయకులు వాటిని నిలబెట్టుకొనేందుకు ఎక్కని గడప, దిగని గడప లేదన్న చర్చలు విశాఖలో ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ విషయంలో ప్రముఖంగా వినబడే పేరు మాత్రం లవ్ ఎన్ కేర్ అధినేత రెవ.డా.పి.యేసుపాదం దే! సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యా సంస్థలూ ఈ వివాదంలో ఉన్నాయంటున్నారు విశాఖలో క్రైస్తవ నాయకులు, పాస్టర్లు. ఎలాగైనా తమకిచ్చిన భూమిని నిలబెట్టుకొనేందుకు రెవ.పి.యేసుపాదం శతవిధాలా ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. అందుకోసం సియం చంద్రబాబు దృష్టిలో పడేట్లు రకరకాల కార్యక్రమాల నిర్వాహణకై ప్రయత్నాలు మొదలెట్టారనీ వింటున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో క్రైస్తవునిగా గుర్తింపున్న మంత్రి రావెల కిషోర్‌బాబు అందుకు సహకరించేట్లు రెవ.డా.పి.యేసుపాదం ప్రణాళికలేస్తున్నారని వింటున్నాం. ఆ మంత్రితో తనకెంతో పరిచయముందన్నది తెలిపేందుకే గతంలో ఓ స్టార్ హోటల్లో ఆయనకు పాస్టర్ల సమక్షంలో సన్మానం చేసినట్లూ యేసుపాదం గురించి విశాఖలో ఓ పాస్టర్ల గ్రూపు మాట్లాడుతుంటారు. సియం చంద్రబాబు పాలనలో పారదర్శకత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు, కాబట్టి వీళ్ల ఎత్తులు పారవని, ప్రభుత్వం చేయాల్సిందేదో చేయక తప్పదన్న పాస్టర్లూ లేకపోలేదు. సేవ పేరున కోట్లాది రూపాయల భూములను ప్రభుత్వాలను నుంచి తీసుకుని, ఏ సేవా చేయక దర్పం వెలగబెట్టే వారికి ఏనాటికైనా భంగపాటు తప్పదని విశ్వాసులే చెప్పుకుంటున్నారు. ఆ సమయం చంద్రబాబు పాలనలో ఆసన్నమైందనీ వారంటున్నారు. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే అంటున్న చర్చలు పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసుల్లోను ఎడతెగక జరుగుతున్నాయి. మరిన్ని వివరాలు వీలునుబట్టి వచ్చే 'క్రైస్తవనాడు'ల్లో పాఠకులకు అందిస్తాం.

## క్రైస్తవ నాయకులు.. పాస్టర్లకు !

### ...వారసత్వంగా మీవారికి మిగిల్చి వెళ్లేది "ఆత్మలను" రక్షించే సేవనా ?
### తగవులాటల్లోనున్న "ఆస్తులను" రక్షించేందుకు పడరాని పాట్లనా?!

మీ తదనంతరం మీ పిల్లలకు ఏం మిగిల్చి వెళ్తున్నారు? ప్రజలతోను, ప్రభుత్వాలతోను తగాదాలు ఉన్న భూములను, ఆస్తులనా? అవే అయితే మీ దారిద్ర్యాన్ని వారికి అంటగట్టినట్లే! మీ కంటే వారెక్కువగానే దాన్ని మోయాల్సివస్తుంది. అది క్రీస్తు బోధకు విరుద్ధం. శాంతి సమాధానాలతో కూడిన సంతోషకర 'సేవను మనం మన తర్వాతి తరానికి మిగల్చాలి! ఆ సేవలో ఆస్తుల కోసం కుమ్ములాటలు ఉండవు. ఆత్మల రక్షణకై ఆరాటమే ఉంటుంది. అందుకు సహాయం దేవుని యొద్దనుంచే వస్తుంది. మీ సేవ మొదట్లో అలానే ఉండేదేమో.. ఓ సారి గుర్తుచేసుకోండి! ఇన్ని సంవత్సరాలైన తర్వాత మీ సేవ అప్పటిలా ఇప్పుడుందా? లేకుంటే మిమ్మల్ని వాడుకునేది సాతానుగాడే. దేవుడు వాడుకొంటుంటే ఆనాడున్న మనసే మీకు కడవరకు ఉంటుంది. అది దేవుని వలననే సాధ్యం. అందువల్ల దేవుని పాలనలోనే మనందరం కడవరకూ సాగాలి. దాన్నే వారసత్వంగా మన వారసులకు, మనచే నడిపించబడే విశ్వాసులకు ఇవ్వాలి. ప్రజలతోను ప్రభుత్వాలతోను తగాదాలున్న ఆస్తులను, భూములను వారసత్వంగా ఇచ్చి వారిని తగవులాటల్లోకి నెట్టి, కోర్టుల చుట్టూ తిరిగేట్లు చేస్తూ తద్వారా శాపాస్పదులుగా చేయకూడదంటున్నారు బైబిల్లో దేవుని మనసెరిగిన వారు. మీరేమంటారు?! దైవోక్తులు వినుట, ఆచనరణలో చూపుట శ్రేయస్కరం. - బ్రదర్ వైకెయార్



## చాకిరేవు

-ఎడిటర్



# ఫెలోషిప్పుల్లో ఘనుల(?) బోధలు..

## వాక్యాసక్తిగల వారికి బాధలు

**ఘనులైనవారియొద్దకు పోయెదను వారితో మాట్లాడెదను, వారు యెహోవా మార్గమును, తమ దేవుని న్యాయవిధిని ఎరిగినవారై యుందురుగదా అని నేననుకొంటిని. ★**

**పై వాక్యం నెరవేర్చా అన్నట్లు అనేక ఫెలోషిప్పుల నాయకులు భావించుట, నెల నెలా జరిగే తమ ఫెలోషిప్పుల్లో బోధించుటకు ధనవంతులైన వారిని ఆహ్వానించుట చూడగలం. దానిపై వివరణే ఈ శీర్షిక.**

నేటిదినాల్లో ప్రతీజిల్లాలో పాస్టర్లు నెలకోసారి ఒక్కోప్రాంతంలో కూడుకొంటుంటారు. ఆ కూడికకు వారు ఓ బోధకున్ని వాక్యమందించేందుకు ఆహ్వానిస్తుంటారు. ఇది కొన్ని కూడికల్లో 'సక్రమంగా' ఉన్నా అనేక కూడికల్లో 'అక్రమంగా' నే కన్పడుతుంది. అక్రమంగా కన్పించే కూటముల్లో ఈ క్రింది అంశాలు ప్రస్ఫుటంగా గోచరిస్తుంటాయి. ఆయా ఫెలోషిప్పుల ప్రెసిడెంట్, సెక్రటరీలు, మరికొందరు కలసి ఓ డబ్బున్న క్రైస్తవనాయకుని యొద్దకు వెళ్తారు. తమకు వాక్యం చేప్పేందుకు రమ్మని పిలుస్తారు. అందుకు వారు చేయాల్సింది వీరికి భోజనాలకి, ట్రావెలింగ్‌లకు డబ్బులు ఇస్తేచాలు. అవి పొందేందుకు ఎటువంటి సిగ్గూ లజ్జా లేకుండా ఆ నాయకున్ని తెగపొగడుతుంటారు. ఒక్కోసారి ఆయా పొగడ్తలు దేవునికంటే నాయకున్నే హెచ్చిస్తుండుట గమనించగలం. వాక్యప్రేమికులు ఎవరైనా ఆయా సమయాల్లో అక్కడుంటే వారికి వీరి పొగడ్తలు జుగుప్సను కల్గిస్తాయనుట నిర్వివాదాంశం. మొత్తానికి ఏదోలా ఆ నెలకి ఫెలోషిప్ జరిగిందనిపిస్తారు. అలా ప్రతి నెలా ఎవరో ఒక 'ధనవంతున్ని' తమ పబ్బం గడుపుకొనేందుకు వాడుకొంటుంటారు. వీరికి భోజనాలు పెట్టి డబ్బులిచ్చే వారికి మాత్రమే వాక్యావగాహన ఉంటుందా? వారే బోధింప సమర్థులా? ఆయా ప్రాంతాల్లో వాక్యం లోతుగా చేప్పే వారేవరూ లేరా? ఇవన్నీ ప్రశ్నలే ! ఎందుకుండరు? ఉంటారు! కానీ వారి దగ్గర డబ్బులు లేకపోవచ్చు. అందువల్ల వారిని పిలవరు ఫెలోషిప్పు పెద్దలు. కాపర్లకు లోతైన వాక్యము అవసరమా లేక భోజనాలు, దారి ఖర్చులకు చార్జీలు అవసరమా? ఆలోచించాలి!

వాక్యములోగల మర్మాలు, జ్ఞానపులోతులు అవసరం లేనట్లే ఉంటాయి వీరి ప్రవర్తనలు. ఎంతసేపూ లోకస్తులను, అందునా ధనవంతులను ఆకట్టుకొనుటకే వీరి ప్రయాసంతా అన్పిస్తుంటుంది. ధనవంతులైన నాయకులూ ఏం అమాయకులుకారు. వీరికి చిల్లరడబ్బులు విదిలించి, వీరిని విదేశీయు లొచ్చినప్పుడు తెగ వాడుకొంటారు. వీరేమో వాక్యావగాహన లేనివారగుటవల్ల ఆయా మిషనరీల కల్ల బొల్లి కబుర్లకు, ప్రేమా పూర్వక మాటలకు పడిపోతారు. వీరిని చూపి ఆ నాయకులు /మిషనరీలు విదేశీయుల వద్ద డబ్బు గుంజేస్తారు. ఎవరు ఎవరికి సంపూర్ణంగా ఉపయోగపడరు. సంఘాలు వీరిని నమ్ముకొని వీరి కోసం ఎదురు చూపులు చూస్తుంటాయి. వారి కాపర్లేమో సంఘాలను వదిలి నాయకుల ఇండ్లంట ఉంటూ చాకిరీ చేస్తుంటారు. అందువల్లే రాష్ట్రంలో అనేక సంఘాలు కకావికలమౌతున్నాయి. ఆయా కాపర్ల అవిధేయతే వారి సంఘ విచ్ఛిత్తికి కారణభూతమవుతుంది.అది గమనించాలన్నా, సరిచేసుకోవాలన్నా వారికి వాక్యావగాహనుండాలి. బ్రతుకుకాలమంతా వాక్యం నేర్చుకోవాలి. వాక్యమే యేసుక్రీస్తు. ఆయన్నెరుగుతుంటే ఆశీర్వాదాలకు అంతుంటుందా?ఉండదుగాక ఉండదు. కాపర్లది గమనించేదెప్పుడో? దేవుడు అప్పగించిన ఆయన పిల్లలను ఆయన వాక్యంలో బలపరిచేదెన్నడో? దేవుని కెరుక ! దేవుని అశీర్వాదాలు పొందేందుకు అట్టి వారందరు వాక్యావగాహనకై శ్రమించాలన్నదే నా ప్రగాఢ కోరిక. నా కోరికను అట్టివారి యెడల దేవుడు నెరవేర్చుగాక – ఆమెన్.

**'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా? అయితే ఈ క్రింది వెబ్‌సైట్ ను దర్శించండి.**

**www.christavanaadu.weebly.com**

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి

మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో మూడు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు

1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని

2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని

3) భారతదేశ ఐకమత్యం కొరకు ప్రార్థన చేయండి – బిషప్ ఎం.ఎ.పాల్

**లోకోక్తి :** చావుకు భయపడేవారు... జీవితాంతం భయపడుతూనే బతుకుతారు. ఏక్షణాన్నైనా చనిపోవడానికి సిద్ధంగా ఉన్న వారే జీవితాన్ని పూర్తిగా అనుభవించగలుగుతారు. - మార్క్‌ట్వెయిన్

### పాస్టర్ అబ్రహాం ఆధ్వర్యంలో..

# యేసుక్రీస్తు ఉజ్జీవ పండుగలు



పాస్టర్ అబ్రహాం



బ్రదర్ మంత్రి జాన్

విశాఖపట్నం : స్థానిక కొబ్బరితోటదరి మున్సిపల్ కమ్యూనిటీహాల్లో మూడు రోజులు 'యేసుక్రీస్తు ఉజ్జీవ పండుగలు' నిర్వహించారు. పాస్టర్ అబ్రహాం మరియు వారి సంఘస్తులు, ఇతరులు ఈ సభల్లో పాల్గొన్నారు. రెండో రోజున సేవకుల సదస్సు జరిపారు పాస్టర్ అబ్రహాం.



క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

సంప్రదించండి : ఆఫీస్ : ఫ్లాట్ నెం. 401, బొచ్చా స్క్వేర్. 5వ, అంతస్తు, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-6002999

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1-15 అక్టోబర్ 2015

# కోపము

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



హృదయములో నుండి జీవధారలు బయలుదేరుతాయి కాబట్టి నీ హృదయమును భద్రముగా కాపాడుకోవాలి. హృదయములో దాగియుండి నీ జీవితమును పతనము చేసే మరియొక పాపము 'కోపము'. కోపపడుడి గాని పాపము చేయకుడి. కొన్ని మంచి కార్యములు కొరకు కోపగించినా వెంటనే కోపము తొలగించుకోవాలి. నీవు ఎప్పుడూ కోపగిస్తుంటే నీలో నున్న పరిశుద్ధాత్మ దేవుడు దు:ఖపడి నిన్ను విడిచిపోతాడు. నరుని కోపము నీలో ఉంటే పాపమునకు దారి తీస్తుంది. చేయకూడని కార్యములు చేయడానికి అపవాది నిన్ను ప్రేరేపిస్తాడు. కోపగించినా వెంటనే క్షమించాలి, ప్రేమించాలి. సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు.

**"కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి;"**

- ఎఫెసీ 4:26,27

**'కోపము'** ద్వారా కుటుంబములో సంబంధ బాంధవ్యములు దెబ్బతింటాయి. కుటుంబములో మనస్పర్ధలు, గొడవలు మొదలై కుటుంబములు విచ్ఛిన్నమవుతాయి. కోపము నీ ఆలోచనశక్తిని నశింపజేస్తుంది. తలిదండ్రులు విచక్షణ లేకుండా పిల్లలను కోపగించడము వలన వారు ఇల్లు వదిలిపోతున్నారు. ఉద్యోగ స్థలములో యజమానుడు కోపగించాడని యౌవనబిడ్డలు క్షణికావేశంలో ఉద్యోగము వదిలిపెడతారు; పస్తులు పడియుంటారు. ఒకవేళ నీ యజమానుడు కోపగించినా సహించి క్షమాపణ అడగాలి. నీ కోపము వలన నష్టపోయేది నీవే. నీవు కాకుంటే నీ స్థానములో వేరొక వ్యక్తి నియమింపబడతారు.

**"ఏలువాడు నీ మీద కోపపడినయెడల నీ ఉద్యోగమునుండి నీవు తొలగిపోకుము; ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును."**

- ప్రసంగి 10:4

కొందరు కోపము, ఆవేశము ద్వారా ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇతరులను హత్య చేస్తారు. అందుకే కోపము మానాలి. **"తన కోపమే తనకు శత్రువు, తన శాంతమే తనకు రక్ష"** అని పెద్దలంటుంటారు. అందులో ఎంతో సత్యముంది. పాపములన్నిటిలో కోపమే ప్రధాన పాపమని అన్యులు నమ్ముతారు. పరిశుద్ధ గ్రంథములో కీర్తనకారుడైన దావీదు - **"కోపము మానుము ఆగ్రహము విడిచిపెట్టుము, వ్యసనపడకుము అది కీడుకే కారణము."** (కీర్తన 37:8) అంటాడు. 'Anger is temporary madness' అని ఇంగ్లీష్ భాషలో లోకోక్తి ఉంది. కోపము వచ్చినప్పుడు పిచ్చిగా ప్రవర్తిస్తారు. అరచి కేకలు పెడతారు. ఇల్లంతా గందరగోళము చేస్తారు. సామాన్లు విసిరికొడతారు. పిల్లలను చితకబాదుతారు. కొన్ని గృహాలలో భర్త భార్యను కొడతాడు; కొందరు భార్యలు భర్తను కొడతారు. ఇలాంటి గృహాలలో దైవసన్నిధి ఎలాగుంటుంది? మీరు అపవాదికి చోటివ్వకూడదు. ఒకరు కోపగిస్తే ఇంకొకరు మౌనంగా సహించి కోపము అణచుకోవాలి. అప్పుడు గొడవ అణిగిపోతుంది. కుటుంబములో శాంతి సమాధానము నెలకొని యుండాలంటే కోపము వదిలిపెట్టాలి. నీవు ప్రార్థన చేస్తే - **"సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును."**

- రోమా 16:20

**"సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకడు క్షమించుడి."**

- ఎఫెసీ 4:31,32

దేహము దేవుని ఆలయము, పరిశుద్ధాత్మకు నిలయమైయుంది. నీవు ఎప్పుడూ కోపముతో వ్యసనముతో ఉంటే నీలో ఉన్న పరిశుద్ధాత్ముడు దు:ఖపడతాడు. అందుకే కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వమును విసర్జించి ఒకరియెడల ఒకరు దయగలిగి దేవుడు మనలను క్షమించినట్లు మనము ఒకరినొకరు క్షమించాలి. నీ హృదయములో జాలి, కరుణ, దయ నింపుకోవాలి. కోపమును తొలగించుకోవాలి. నీలో కోపము నిలిచియుంటే ఆత్మాభిషేకము పోగొట్టుకుంటావు. సిలువలో వ్రేలాడుతున్న యేసుక్రీస్తును జ్ఞాపకము చేసుకో. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. తిరుగుబాటు చేసిన వారికై విజ్ఞాపన చేశాడు.

**'కోపము'** నీ దేహమునకు కీడు చేస్తుంది. కోపము వలన సుఖంగా నిద్రపోలేవు. అందువలన నీ శరీరము అలసట, హైపర్ టెన్షన్, గుండెజబ్బులు, అల్సర్, స్టమక్ డిజార్డర్స్ లాంటి వ్యాధులకు నిలయమవుతుంది. పరిశుద్ధాత్మము నిలయముగా ఉండాల్సిన దేహము రోగాల బారిన పడుతుంది. కోపము వలన నీవు తీసుకున్న ఆహారము జీర్ణమవదని, ప్రేగులకు సంబంధించిన వ్యాధులు వస్తాయని వైద్యులు అంటున్నారు. కోపము ద్వారా చర్మ సంబంధిత వ్యాధులు, ఎముకలక సంబంధించిన వ్యాధులు కూడ వస్తాయని వైద్యశాస్త్రము తెలియజేస్తుంది. కాబట్టి కోపము తొలగించుకోవాలి. కోపము వచ్చినప్పుడు ఒకటి నుండి వంద వరకు అంకెలు లెక్కించుమని కొందరు సలహా ఇస్తారు. నన్నడిగితే కోపము నీలో ప్రవేశించకుండ దేవుని వెయ్యి నామములు ధ్యానిస్తుంటే నీ హృదయము ప్రేమతో, స్తుతులతో నింపబడుతుంది.

కోపము వలన నీ ముఖము వికారమవుతుంది. పండ్లు కొరుకుతూ అరుస్తూ దయ్యములాగా మారిపోతావు. యేసు రక్తములో కడుగబడిన నీవు దేవుని ముఖకాంతి కలిగి యుండాలి; అందుకే వెంట వెంటనే క్షమించే స్వభావము కలిగియుండాలి.

**"కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్న బుచ్చుకొనగా, యెహోవా కయీనుతో - నీకు కోపమేల? ముఖము చిన్న బుచ్చుకొని యున్నావేమి? నీవు సత్క్రియ చేసినయెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును."**

- ఆదికాం. 4:5-7

యెహోవా దేవుడు హేబేలు అర్పణను లక్ష్యపెట్టినందున, అతని సహోదరుడైన కయీను కోపముతో హేబేలును చంపివేస్తాడు. కోపము హత్యకు దారితీసింది. కయీను శాపగ్రస్తుడై పోయాడు. కోపము నీ హృదయములో ప్రవేశించకుండ నీ హృదయమును దేవుని వాక్యముతో నింపుకోవాలి. కోపము హత్యకు కారణమయింది.

**"కోపిష్ఠుడు కలహము రేపును ముంగోపి అధికమైన దుష్క్రియలు చేయును."**

- సామెత 29:22

మనస్సులో దేవునికి చోటివ్వకుంటే చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు అప్పగిస్తాడు. అందుకే నీ హృరయముంటే కోపముంటే తొలగించుకోవాలి.

**"మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును."**

- సామెత 15:1

మృదువైన మాటలు కోపమును చల్లార్చుతాయి. కాబట్టి మన మాటలు మృదువుగా ఉండాలి. ఇతరులను నొప్పించే రీతిగా ఉండకూడదు. ముఖ్యముగా స్త్రీలు ప్రేమగా, మృదువుగా మాట్లాడితే ఆ గృహాలలో ఎంత నెమ్మది ఉంటుంది! కొందరు ఎదుటివారితో చాలా దురుసుగా సమాధానమిస్తారు. కోపము చిన్నగా రగులుకొని ఇల్లంతటిని తగులబెడుతుంది. అసమాధానము, దు:ఖము, పాపము, శాపమునకు దారితీస్తుంది. అందుకే విశ్వాసికి కోపము తగదు. అందరితో సమాధానముగా ఉండాలి. సమాధానము వెదకి దానిని వెంటాడాలి. శక్యమైతే సమస్త మునుష్యులతో సమాధానముగా ఉండాలి. మేలు చేత కీడును జయించాలి. నీ శత్రువు నీ యింటికి వచ్చినా ప్రేమతో ఆహ్వానించాలి. భోజనము పెట్టాలి.

**"నీ పగవాడు ఆకలిగొనినయెడల వానికి భోజనము పెట్టుము దప్పిగొనినయెడల వానికి దాహమిమ్ము అట్లు చేయుటచేత వాని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు యెహోవా అందుకు నీకు ప్రతిఫలమిచ్చును."** - సామెత. 25:21,22

పగతీర్చుట దేవుని పని. యుద్ధము యెహోవాది. దేవుడు నీ పక్షమున కార్యములు సఫలము చేయాలంటే నీ కోపము అణచుకొని అందరిని ప్రేమించాలి, క్షమించాలి. అప్పుడే నీ జీవితములో దైవకార్యములు చూస్తావు.

కొన్ని సంవత్సరాల క్రిందట దాదాపు 70 సంవత్సరాల వృద్ధుడు నా దగ్గరకు వచ్చి అమ్మా, మా ఇల్లు దర్శించి, ప్రార్థన చేయుమని అడిగాడు. వారి పిల్లలందరికి వివాహములయి ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. పెద్ద ఇంట్లో భర్త, భార్య మాత్రమే ఉంటారు. కాని వేరు వేరుగా ఉంటారు. 30 సంవత్సరాల నుండి ఆ భార్య అతనితో మాట్లాడము మానేసింది. వృద్ధాప్యములో ఎవరికి వారు ఒంటరిగా గడుపుతున్నారు. నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. డఫెన్స్‌లో ఉద్యోగము చేసేటప్పుడు ఆ వ్యక్తి ఏదో చిన్న పాపము చేశాడని ఆమె మాట్లాడటము మానివేసింది. ఆ భార్య ఎంత కఠినత్మురాలంటే భర్తకు గుండె నొప్పి వచ్చి గట్టిగా అరుస్తుంటే కూడా రాలేదు. ఆ వ్యక్తి చనిపోయాడు. ఎంత కృూరమైన స్వభావము. భార్యాభర్తలంటే ఏకశరీరము. ఒకరు తప్పుచేస్తే వేరొకరు క్షమించాలి. పరిశుద్ధాత్మతో నింపబడితే నీకు కీడు చేసిన వారిని కూడా క్షమించి ప్రేమిస్తావు. దేవుడు మనలను క్షమించిన ప్రకారము మనము ఇతరులను క్షమించాలి. ప్రేమ దోషములను కప్పుతుంది. భర్త కోపగించినా ప్రేమించు, పరిచర్యచేయి, ఆహారము వడ్డించు, నీలోని ప్రేమకు ఆయన కోపము మంచులా కరిగిపోతుంది. దేవుని దీవెనలు అట్టి కుటుంబముల మీద ఉంటాయి. జ్ఞానము కలిగిన స్త్రీగా ప్రార్థనతో, సహనముతో, ప్రేమతో దేవుని వాక్యము మీద నీ గృహము కట్టుకోవాలి.

యేసు ప్రభువు మందిరములో క్రయ విక్రయములు జరుగుట చూసి వారి బల్లలను పీఠములను పడద్రోసి నా మందిరము సమస్త జనులకు ప్రార్థనా మందిరము, మీరెందుకు దొంగల గుహగా చేశారని వారిని గద్దించాడు. మంచి కార్యము కొరకు ప్రభువు కోపగించాడు. దేవుని కోపము నిమిషమాత్రమే గాని ఆయన దయ ఆయుష్కాలమంత ఉంటుంది. మందిరము పాడు చేస్తున్నారని కోపగించాడు గాని వెంటనే దయతో కనికరముతో నింపబడి కుంటివారిని గ్రుడ్డివారిని స్వస్థపరచాడు.

**"యేసు దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయువారినందరిని వెళ్లగొట్టి, రూకలు మార్చు వారి బల్లలను గువ్వలమ్మువారి పీఠములను పడద్రోసి - నా మందిరము ప్రార్థన మందిరమనబడును అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను. గ్రుడ్డివారును కుంటివారును దేవాలయములో ఆయన యొద్దకురాగా ఆయన వారిని స్వస్థపరచెను."** - మత్తయి 21:12-14

దేవుని సేవకులు, నిన్ను నడిపించే కాపరిగా నిన్ను గద్దిస్తే వారిపై అలగడము, మందిరమునకు రాకుండా వారికి వ్యతిరేకముగా మాట్లాడము నీకు దీవెనకరము కాదు. నిన్ను సరియైన మార్గములో నడుపుటకు వారిని ఆత్మాభిషేకముతో నింపి నీకు కాపరిగా నియమించినందుకు దేవుని స్తుతించాలి. నిన్ను గద్దించి బుద్ధిచెప్పి సరిచేసే వారు లేకుంటే పట్టాలు తప్పి ప్రమాదములో పడిపోతావు. అందుకే దావీదు భక్తుడు నీతిమంతుడు నన్ను గద్దించుట నాకు తైలాభిషేకము; అట్టి అభిషేకమును నేను త్రోసివేయను అంటున్నాడు. హృదయములోనుండి కోపము తొలగించుకొని సాధువైనట్టి మృదువైన స్వభావముతో నిండియుండాలి.

**"ఎట్లనగా వారు అతని ఆత్మమీద తిరుగుబాటుచేయగా అతడు తన పెదవులతో కానిమాట పలికెను."** -కీర్తన 106:33

ఇశ్రాయేలు ప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు వారిని నడిపించే నాయకుడైన మోషే సహనము కోల్పోయి కోపముతో ద్రోహులారా, అని కానిమాట పలికాడు. మోషే గొప్ప దైవజనుడు; దేవుని చేత ఎన్నుకొనబడిన వ్యక్తి; లక్షలాది ఇశ్రాయేలు ప్రజలను నడిపిస్తున్నాడు. దేవుడు అతనితో ముఖాముఖిగా మాట్లాడుతాడు. భూజనులందరిలో సాత్వికుడు. అయినా క్షణికావేశముతో ప్రజలను ద్రోహులారా అని అనరాని మాట పలికి కనాను రాజ్యము చూడలేకపోయాడు. బండ నుండి నీళ్లు ఇవ్వగలిగింది దేవుడు. మోషే దేవుడు చెప్పినట్లు చేస్తే బండలో నుండి నీళ్లు దేవుడిస్తాడు గాని

**"ద్రోహులారా వినుడి; మేము ఈ బండలో నుండి మీకొరకు నీళ్లు రప్పించవలెనా? అనెను."**

- సంఖ్యాకాం. 20:10

మహాకోపిష్ఠి, జగడగొండి, మూర్ఖుడు, మూర్ఖురాలు అని అనిపించుకోకుండ పరిశుద్ధులు, ఆత్మపూర్ణులు దేవునియందు భయభక్తులు కలిగినవారు అనే సాక్ష్యము ఎంత బాగుంటుంది. అందుకే

**"దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపింపుము."** - కీర్తన 139:23,24

అని ప్రార్థించాలి. వాక్యమనే అద్దములో నిన్ను నీవు పరీక్షించుకొని నీ హృదయములో పాపముంటే తొలగించుకొని పరివర్తన చెంది పరిశుద్ధ జీవితము జీవించాలి.

**ప్రార్థన :** ప్రభువా, నా హృదయములో నుండి కోపము తొలగించి దీర్ఘశాంతము దయచేయి. పట్టణము పట్టుకొను పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతుడు శ్రేష్ఠుడని నీ వాక్యము బోధిస్తుంది. కాబట్టి ఓర్పు, సహనము, శాంతి నాకు దయచేయండి. క్రీస్తు సారూప్యము లోనికి నన్ను మార్చుమని యేసు నామములో అడుగుతున్నాను తండ్రీ! ఆమేన్!

# ప్రభురాకడ సభలు

<u>విశాఖపట్నం :</u> స్థానిక గొల్లలపాలెంలోగల ఐపిసి చర్చ్‌లో 'ప్రభురాకడ సభలు' మూడురోజులపాటు నిర్వహించారు. ప్రసంగీకులుగా రెవ.డా.సిహెచ్ డేవిడ్ బ్రెన్‌హామ్, పాస్టర్ నెహెమ్యా డేవిడ్‌లు ఆహ్వానించబడ్డారు.


డా.జాన్ సుధాకర్


పాస్టర్ నెహెమ్యా డేవిడ్


బిషప్ ఎం.మోహనరావు


పాస్టర్ రాయ్ థియోఫిలస్



హెబ్రోను సంఘకాపరి డా.జాన్ సుధాకర్, సిస్టర్ మెర్సీజాన్, పాస్టర్ రాయ్ థియోఫిలస్‌లు నిర్వహకులుగా జరిగిన ఈ సభల్లో అనేకులు పాల్గొన్నారు. హెబ్రోను సంఘ వ్యవస్థాపకులు రెవ.జార్జిరాజు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ డా.జాన్ సుధాకర్, మెర్సీజాన్ దంపతులు, వారిచే నడిపించబడే సంఘస్తులు ప్రతియేటా ఈ సభలను జరుపుతుంటారు.

# మరో ఎఐసిసి ప్రారంభం!


తర్జుమా చేస్తున్న బ్రదర్ జాన్ | వాక్యం అందిస్తున్న బిషప్ ఎం.ఎ.పాల్

<u>విశాఖపట్నం :</u> స్థానిక గొల్లలపాలెం ఐపిసి చర్చ్‌లో 'ఎఐసిసి' అంటూ ఓ సంస్థ స్థానిక నాయకులతో ఓ సమావేశాన్ని జరిపింది. గతంలో ఎఐసిసిలో ఉంటూ విడిపోయిన రెవ.జి.హానోక్ ఈ సంస్థను ప్రారంభించారని చెబుతున్నారు. ఇంతకుముందున్న ఎఐసిసి ఏమేమి చేయలేకపోయిందో అవన్నీ మేం చేసి చూపుతామంటూ చెప్పుకొచ్చారు సంస్థకు


రెవ.జి.హానోక్


బిషప్ ఎం.మోహనరావు


రెవ.డా.ఎస్ రాజుబాబు

సంబంధించినవారు. ఈ సమావేశంలో బిషప్ ఎం.ఎ.పాల్, బిషప్ ఎం.మోహనరావు, రెవ.డా.ఎస్.రాజుబాబు, రెవ.డా.జాన్ సమర్పణ రాజు, శ్రీమతి విజయ చిత్రాంజన్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ చేయబోయే కార్యాలను వివరించారు రెవ.జి.హానోక్. ఇలాంటి సమావేశాలు ప్రతిజిల్లాలోను జరుపుతున్నారని తెలుస్తోంది. ఎఐసిసి అంటూ ఇప్పటికెందరో బయల్దేరారు.. నిలబడలేక చతికిలబడిపోయారు. క్రైస్తవసమాజానికి ఏమేలూ చేయలేకపోయారన్న చెడ్డపేరును మాత్రం మిగుల్చుకున్నారన్నది ఎఐసిసి సంస్థ అంటూ బయల్దేరుతున్న వారిపై తెలుగు రాష్ట్రాల్లోగల కాపర్ల చర్చల్లో ముమ్మరంగా వినబడుతుంటుంది. మరి ఈ సంస్థ ఏం చేయనుందో వేచి చూడాల్సిందే. వాక్యానుసారంగాని ఇలాంటి సంస్థలు నిలవనేరవన్నది బైబిల్లో పట్టున్నవారి వాదన. ఆ వాదన నిజమనిపించకమానదు గతంలో ఏర్పడిన ఎఐసిసి సంస్థల తీరుతెన్నులను పరిశీలిస్తే!

**ఇటువంటి వాటిపై వాక్యానుసార వివరణ ఇవ్వమని 'క్రైస్తవనాడు'ను కోరారని తెలిసింది. రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో అందుకు సంబంధించిన వివరణ బ్రదర్ వైకెయార్ ఇవ్వనున్నారని వింటున్నాం. అది తెలిసి సంతోషిస్తున్నాం. - కాపర్లు**

'క్రైస్ట్ చర్చ్'లో..

# జాతీయ ప్రార్థనా దినం


ప్రసంగిస్తున్న రెవ.డా.పి.యేసుపాదం


ప్రసంగిస్తున్న రెవ.అనిత ఐడిన్యాజ్


రెవ.విన్సెంట్ జకర్యా


రెవ.డా.లూక్


బిషప్ ఎం.మోహనరావు



రెవ.పి.పీటర్

<u>విశాఖపట్నం :</u> బిషప్ ఎం.ఎ.పాల్ పర్యవేక్షణలో.. వారి 'క్రైస్ట్ చర్చ్'లో అక్టోబర్ 2వ, తేదీన జాతీయ ప్రార్థనా దినం జరిగింది. స్థానిక నాయకులు రెవ.డా.లూక్, రెవ.విన్సెంట్ జకర్యా, రెవ.సత్యానంద్ తదితరులు ఏర్పాట్లను ఏలోటూ లేకుండా చేసారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ ప్రార్థనా కూటమిలో రెవ.డా.పి.యేసుపాదం, రెవ.అనితా అడిన్యాజ్‌లు ప్రసంగించారు. కార్యక్రమంలో మన్నా మినిస్ట్రీస్ రెవ.పి.పీటర్, రెమా బెస్లింగ్ చర్చి ఎమ్.ఆర్. జేమ్స్ మరియు విశాఖ పట్టణానికి సంబంధిం చిన అనేకమంది కాపర్లు, విశ్వాసులు పాల్గొని దేశం కోసం ప్రార్థించారు.


రెవ.విల్సన్‌బాబు

ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్‌లో...

# విశాఖ పాస్టర్స్ ఫెలోషిప్!


సత్కరించబడుతున్న సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్‌రాజు మరియు సంఘకాపరి రెవ.డేవిడ్ విక్టర్

<u>విశాఖపట్నం :</u> స్థానిక కంచరపాలెంలోనున్న 'ఎయిర్‌పోర్ బాప్టిస్ట్ చర్చ్'నందు రెవ.విల్సన్‌బాబు ఆధ్వర్యంలో 'విశాఖ పాస్టర్స్ ఫెలోషిప్' కాపర్లు కూడుకున్నారు. ప్రతినెల జరిగే ఈ



కూటమిలో సంఘకాపరి రెవ.డేవిడ్ విక్టర్ ప్రసంగించారు. ముగింపులో ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ సెక్రటరీ రెవ.ఎం.పి. సొలొమోన్‌రాజు, సంఘకాపరి రెవ.డేవిడ్ విక్టర్‌లు సత్కరించబడ్డారు.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.